# జేవీపీ కమిటీ తన నివేదికను ఎప్పుడు సమర్పించింది?

గ్రూప్స్ ప్రత్యేకం

ఉద్యమ చరిత్ర



### జనవరి 17 తరువాయి

**17. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. బూర్గుల రామకృష్ణారావు 1952లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసనసభకు ఎన్నికై హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1952, మార్చి 6న పదవీ బాధ్యతలు చేపట్టారు

2. బూర్గుల రామకృష్ణా రావు 1952 నుంచి 1956 వరకు నాలుగు సంవత్సరాలు పరిపాలించారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1 సరైనది  బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి  డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ – బూర్గుల రామకృష్ణారావు సారథ్యంలో మంత్రివర్గం ఏర్పాటు**

- పోలీసు చర్య తరువాత ఎంకే వెల్లోడి ముఖ్యమంత్రిగా ఏర్పడిన పౌర ప్రభుత్వంలో బూర్గుల రామకృష్ణారావు రెవెన్యూ, విద్యాశాఖల మంత్రిగా పనిచేశారు.
- 1952లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నాగర్ కర్నూలు జిల్లా (పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లా) షాద్‌నగర్ నుంచి రాష్ట్ర శాసనసభకు ఎన్నికై హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1952, మార్చి 6న పదవీ బాధ్యతలు చేపట్టారు. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వం 1952 నుంచి 1956 వరకు నాలుగు సంవత్సరాలు పరిపాలన చేసింది.

**18. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. 1951, ఏప్రిల్ 18న వినోబా భావే భూదాన ఉద్యమం మొదటి పాదయాత్రను పోచంపల్లి నుంచి ప్రారంభించారు

2. వినోబాభావే ఈ మొదటి పాదయాత్రకు బాధ్యత కేతిరెడ్డి కోదండరాం రెడ్డి వ్యవహరించారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1 సరైనది  బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –**

- 1951, ఏప్రిల్ 18న వినోబాభావే భూదానోద్యమాన్ని మొదటి పాదయాత్రను పోచంపల్లి నుంచి ప్రారంభించారు. పోచంపల్లి నుంచి వరంగల్ వెళ్లారు. ఈ పాదయాత్రను తెలంగాణలో 51 రోజుల పాటు దాదాపు 200 గ్రామాల్లో జరిగింది. మొత్తంమీద 1,90,000 ఎకరాలు, నల్లగొండ, వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, కడప జిల్లాలకు చెందిన భూస్వాములు భూములు దానం చేశారు. వినోబా భావే మొదటి పాదయాత్రకు ఇన్‌చార్జ్‌గా కోదండ రాంరెడ్డి వ్యవహరించారు.

**19. భారతదేశ ప్రభుత్వపు 50 వేల సైన్యం చేయలేని పని ఒక బక్కచిక్కిన మనిషి తెలంగాణలో చేస్తున్నాడు అని పేర్కొన్నది ఎవరు?**

ఎ. నెహ్రూ  బి. గాంధీ
సి. పటేల్  డి. రాజగోపాల చారి

**జవాబు : ఎ**

**వివరణ** – భూదానోద్యమంపై ప్రధాని నెహ్రూ స్పందిస్తూ 'భారతదేశపు 50 వేల సైన్యం చేయలేని పని ఒక బక్కచిక్కిన మనిషి తెలంగాణలో చేస్తున్నాడు' అని పేర్కొన్నారు.

**20. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు సాధ్యమో కాదో పరిశీలించాలని రాజ్యాంగ పరిషత్ 1968, జూన్ 17న ఎస్‌కే ధార్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది

2. ఎస్‌కే ధార్ కమిషన్ నివేదికను 1949, డిసెంబర్‌లో సమర్పించింది. ధార్ కమిషన్ పరిపాలన ఆధారంగా రాష్ట్రాలు ఏర్పాటు చేయాలి కానీ భాష ఆధారంగా రాష్ట్రాలు ఏర్పాటు చేసయకూడదని తన నివేదికలో పేర్కొంది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1 సరైనది  బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : డి**

**వివరణ – ధార్ కమిషన్**

- భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు సాధ్యమో కాదో పరిశీలించాలని రాజ్యాంగ పరిషత్ 1948, జూన్ 17న ఎస్‌కే ధార్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అధ్యక్షులు ఎస్‌కే ధార్, సభ్యులు – డా. పన్నాలాల్ (రిటైర్డ్ ఐఏఎస్ అధికారి), జగత్ నారాయణ్ బాల్ (న్యాయవాది, రాజాంగ్య సభ సభ్యుడు) ఆంధ్రరాష్ట్ర ఏర్పాటును వాయిదా వేయాలని నీలం సంజీవరెడ్డి 20 మంది శాసన సభ్యులతో వెళ్లి ఎస్‌కే ధార్ కమిషన్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఎస్ కే ధార్ కమిషన్ నివేదికను 1948 డిసెంబర్‌లో సమర్పించింది.
- ధార్ కమిషన్ పరిపాలన ఆధారంగా ఏర్పాటు చేయాలి కానీ భాష ఆధారంగా రాష్ట్రాలు ఏర్పాటు చేయకూడదని తన నివేదికలో పేర్కొంది. దీంతో భాషా రాష్ట్రాల వాదులు నిరుత్సాహపడ్డారు.

**22. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. 1953, ఫిబ్రవరి 7న కేవన్ వాంఛూ కమిటీ నివేదికను కేంద్ర హోంశాఖకు సమర్పించింది.

2. భాషా ప్రాతిపదికన ఏర్పడ్డ మొదటి రాష్ట్రంగా ఆంధ్రరాష్ట్రం చరిత్రకెక్కింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1 సరైనది  బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ** – జస్టిస్ కైలాసనాథ్ వాంఛూ కమిటీ..

- ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు వల్ల ఉత్పన్నమయ్యే ఆర్థిక, పరిపాలన పరమైన సమస్యల పరిష్కారం కోసం కేఎస్ వాంఛూ నేతృత్వంలో ఏక సభ్య కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ 1953, జనవరి 9 నుంచి 27 వరకు ఆంధ్ర, మద్రాస్‌లో పర్యటించి ప్రజల అభ్యర్థనలను స్వీకరించింది. 1953, ఫిబ్రవరి 7న కేఎస్ వాంఛూ కమిటీ నివేదికను కేంద్ర హోంశాఖకు సమర్పించింది.
- 1963, సెప్టెంబర్ 14న ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు చట్టానికి రాష్ట్రపతి ఆమోదం లభించింది. కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రాన్ని ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 1953, అక్టోబర్ 1న ప్రారంభించారు. భాషా ప్రాతిపదికన ఏర్పడ్డ మొదటి రాష్ట్రంగా ఆంధ్రరాష్ట్రం చరిత్రకెక్కింది.

**23. 'భాషా ప్రయుక్త రాష్ట్రాలపై నా ఆలోచనలు' అనే పుస్తకాన్ని ఎవరు రచించారు?**

ఎ. అంబేద్కర్  బి. నెహ్రూ
సి. గాంధీ  డి. రాజగోపాల్

**జవాబు : ఎ**

**వివరణ** : 1955 డిసెంబర్‌లో బీఆర్ అంబేద్కర్ చిన్న రాష్ట్రాల ఏర్పాటు, ఎస్ఆర్‌సీ నివేదికపై తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ భాషా ప్రయుక్త రాష్ట్రాలపై నా ఆలోచనలు అనే పుస్తకాన్ని రచించాడు.

**24. నిజాం పరిపాలనలో కింది అధికారులను, వారి విధులతో జతపరచండి.**

| జాబితా 1 | జాబితా 2 |
|---|---|
| ఎ. దేశ్‌ముఖ్ | 1. రెవెన్యూ కాంట్రాక్టర్ |
| బి. సర్బస్తదార్లు | 2. ఆదాయ సేకరణ కలెక్టర్ |
| సి. సదర్–ఉస్–సుదుర్ | 3. ప్రజల, నేరస్తుల పాలనా నిర్వహణ |
| డి. ఖాజి–ఇ–సుబాహ్ | 4. మత విభాగం |

ఎ) ఎ–2, బి–1, సి–4, డి–3
బి) ఎ–2, బి–3, సి–1, డి–4
సి) ఎ–2, బి–3, సి–4, డి–1
డి) ఎ–1, బి–2, సి–3, డి–4

**జవాబు : ఎ**

**వివరణ** – నిజాంలు 1724 నుంచి 1948 వరకు 224 సంవత్సరాలు హైదరాబాద్ రాజ్యాన్ని రాచరిక పద్ధతిలో పరిపాలించారు.

- నిజాం అనే పదం 1719 నుంచి భారతదేశంలోని హైదరాబాద్ రాష్ట్రానికి చెందిన స్థానిక సార్వభౌమాధికారుల బిరుదుగా ఉంది.
- నిజాంలు అసఫ్ జాహీ రాజవంశానికి చెందినవారు. మొఘల్ చక్రవర్తుల ఆధ్వర్యంలో 1713 నుంచి 1721 వరకు దక్కన్ వైస్రాయ్‌గా పనిచేసిన మీర్ కమర్–ఉద్–దిన్ సిద్దిఖీ ఈ రాజవంశాన్ని స్థాపించాడు.
- అసఫ్ జాహీలు అని కూడా పిలిచే ఏడుగురు నిజాంలు హైదరాబాద్‌ను ఏడో నిజాం అయిన అసఫ్ జాహీ నవాబ్ మీర్ అలీఖాన్ బహదూర్ నాయకత్వంలో 1948 వరకు పాలించారు
- 1947 ఆగస్టులో భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత, నిజాం భారతదేశంలో చేర కూడదని నిర్ణయించుకున్నాడు.
- ఏదేమైనా అతని పాలన 1948 సెప్టెంబర్‌లో భారతసైన్యం ఆపరేషన్ పోలోను ప్రారంభించడంతో ముగిసింది.
- ఆపరేషన్ పోలోకు నాటి హోం మంత్రి, భారత ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వం వహించారు
- హైదరాబాద్ రాష్ట్రం ఆక్రమించిన తర్వాత, నిజాం తన పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. తన పాలన ముగిసిన తరువాత కూడా అసఫ్ జాహీ తన బిరుదును నిలుపుకోవడానికి అనుమతించారు.

**25. 1952, సెప్టెంబర్ 7న ముల్కీ నిబంధనలను పరిశీలించడానికి ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ కమిటీలో కింది వాటిలో సభ్యులు ఎవరున్నారు?**

1) కొండా వెంకట రంగారెడ్డి
2) డాక్టర్ మేల్కొటి
3) కాళోజి నారాయణ రావు
4) నవాజ్ జంగ్

ఎ) 1, 2, 3  బి) 1, 2, 4
సి) 1, 3, 4  డి) 1, 2, 3, 4

**జవాబు : బి**

**వివరణ –**

- ముల్కీ ఉద్యమం తీవ్రతమవతున్న నేపథ్యంలో ప్రభుత్వం 1952, సెప్టెంబర్ 7న ముల్కీ నిబంధనలను పరిశీలించడానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది
- ఈ కమిటీ సభ్యులు – కొండా వెంకట రంగారెడ్డి, పూల్ చంద్ గాంధీ, డా. మేల్కొటి, నవాజ్ జంగ్
- ఈ కాలంలో, 1952, సెప్టెంబర్ 13న ఉర్దూ వార్త పత్రిక 'ఆవాద్' సంపాదకుడు సయ్యద్ అక్తర్ హుస్సేన్, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం కింద అరెస్ట్ చేశారు
- అతనితో పాటు మరో జర్నలిస్ట్ బేగం సాదిక్ జహాన్ కూడా అరెస్ట్ అయ్యారు.

**21. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. జేవీపీ కమిటీ తన నివేదికను 1949, ఏప్రిల్ 5న సమర్పించింది.

2. జేవీపీ కమిటీ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును కొన్నాళ్లు వాయిదా వేయాలని సూచించింది. కానీ ఆంధ్రరాష్ట్ర విషయంలో మాత్రం ప్రజల నుంచి డిమాండ్ వచించినప్పుడు దాన్ని పరిశీలించవచ్చని పేర్కొంది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1 సరైనది  బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి  డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ – జేవీపీ కమిటీ**

- ఎస్ కే ధార్ కమిషన్ నివేదికను సమర్పించిన కొన్ని రోజులకే ఈ సమస్యను పరిష్కరించడానికి 1948 డిసెంబర్ ఐఎన్‌సీ సమావేశం పట్టాభి సీతారామయ్య అధ్యక్షతన జైపూర్‌లో జరిగింది. ఈ సమావేశంలో జేవీపీ కమిటీని నియమించింది. ఈ జేవీపీ కమిటీ తన నివేదికను 1949, ఏప్రిల్ 5న సమర్పించింది. ఈ కమిటీ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును కొన్నాళ్లు వాయిదా వేయాలని సూచించింది. కానీ ఆంధ్రరాష్ట్ర విషయంలో మాత్రం ప్రజల నుంచి డిమాండ్ వచ్చినప్పుడు దాన్ని పరిశీలించవచ్చని పేర్కొంది.
- కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల విసుగు చెందిన ప్రజలు ఆందోళనలు ప్రారంభించారు. దీంతో మద్రాస్ శాసనసభలో ఆంధ్ర, ఆంధ్రేతర శాసన సభ్యుల సమాన ప్రాతినిధ్యంతో 'విభజన కమిటీ'ని ఏర్పాటు చేయాలని మద్రాసు ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం కోరింది.

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



### విద్య, ఉద్యోగ సమాచారం

## హెచ్‌పీసీఎల్ రిఫైనరీలో...

**హెచ్‌పీసీఎల్ రాజస్థాన్ రిఫైనరీ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 121
- పోస్టులు: ఇంజినీరింగ్ ప్రొఫెషనల్స్
- విభాగాలు: కెమికల్, ఫైర్ అండ్ సేఫ్టీ, ప్లాస్టిక్, పాలీమర్, పెట్రోకెమికల్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 8
- వెబ్‌సైట్: www.hrrl.in

## గతిశక్తి విశ్వవిద్యాలయంలో...

**వడోదరలోని గతిశక్తి విశ్వవిద్యాలయంలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 21
- పోస్టులు: చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, జాయింట్ రిజిస్ట్రార్, డిప్యూటీ రిజిస్ట్రార్, ఐటీ అండ్ సిస్టమ్స్ ఆఫీసర్, సీనియర్ సెక్షన్ ఆఫీసర్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 17
- వెబ్‌సైట్: https://gsv.ac.in

## రైట్స్ లిమిటెడ్‌లో...

**రైట్స్ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఐటీ ప్రొఫెషనల్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 5
- పోస్టులు: ప్రోగ్రామ్ మేనేజర్, ఫుల్‌స్టాక్ డెవలపర్, డెవోప్స్ ఇంజినీర్ తదితరాలు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- వెబ్‌సైట్: www.rites.com

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్


పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ ప్రత్యేకం : కరెంట్ అఫైర్స్, పాలిటీ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఏది పెరగడం వల్ల 'గ్రీన్ హౌస్ ఎఫెక్ట్' సంభవిస్తుంది?

గ్రూప్స్ ప్రత్యేకం

జనరల్ సైన్స్




1. మొక్కల్లో అత్యంత క్రియాపరంగా కణవిభజన జరిగే ప్రాంతం ?
   1. కాండం  2. పత్రాలు
   3. వేర్లు  4. ఫలాలు
2. టమాటా రంగుకు కారణం?
   1. కెరోటినాయిడ్స్
   2. ఫ్లావనాయిడ్స్
   3. విటమిన్స్  4. ఖనిజలవణాలు
3. ట్రకోమా అనే వ్యాధి ఏ భాగానికి వస్తుంది?
   1. హృదయం  2. మెదడు
   3. ఊపిరితిత్తులు  4. కళ్ళు
4. జాతీయ సైన్స్ దినోత్సవం ?
   1. 28 ఫిబ్రవరి  2. 22 జూలై
   3. 5 జూన్  4. 28 అక్టోబర్
5. థయమిన్ లోపం వల్ల వచ్చేది?
   1. ఎనీమియా  2. బెరి–బెరి
   3. స్కర్వీ  4. రేచీకటి
6. కిరణజన్య సంయోగక్రియకి అవసరమైనది?
   1. $O_2$  2. CO
   3. $CO_2$  4. $N_2$
7. తిమింగళం ఏ సమూహజీవి?
   1. క్షీరదాలు  2. సరీసృపాలు
   3. చేపలు  4. ఉభయచరాలు
8. ICRISAT ఉన్న ప్రదేశం?
   1. మనీలా  2. కొలంబో
   3. ముంబయి  4. హైదరాబాద్
9. పాలలోని నీటి శాతాన్ని కొలిచేది?
   1. లాక్టోమీటర్  2. హైడ్రోమీటర్
   3. హైగ్రోమీటర్  4. పిక్నోమీటర్
10. డయాలసిస్ ప్రక్రియలో రక్తమార్పిడి కోసం ఉపయోగించే నాళాలు ఏ పదార్థాలచే నిర్మితం?
    1. పాలీఇథిలిన్  2. పాలిసిలికాన్
    3. పాలీవినైల్ క్లోరైడ్  4. సెల్లోఫేన్
11. 'గ్రీన్ హౌస్' అమలు కింది వాటిలో దేనితో వ్యవహరించును?
    1. కింది వాతావరణాన్ని చల్లబరచడానికి
    2. ఉపరితల వాతావరణాన్ని వేడి చేయడం
    3. ఉపరితల వాతావరణాన్ని చల్లబరచడం
    4. కింది వాతావరణాన్ని వేడి చేయడం
12. పేస్‌మేకర్ కింది వాటిలో దేనికి సంబంధించింది?
    1. గుండె  2. ఊపిరితిత్తి
    3. కాలేయం  4. మూత్రపిండం
13. మెదడు బరువు ఎంత (సుమారుగా)?
    1. 1400 గ్రా.  2. 1000 గ్రా.
    3. 1200 గ్రా.  4. 800 గ్రా.
14. శొంఠి కొమ్ము/జింజర్‌లో ఆర్థికంగా ఉపయోగపడే భాగం?
    1. లశునం  2. ఫలం
    3. కొమ్ము  4. వేరు
15. కాఫీ విత్తనాల్లో తినే భాగంగా దేన్ని ఉపయోగిస్తారు?
    1. టపేటమ్  2. జాపత్రి
    3. కారంకుల్  4. పరిచ్ఛదము
16. ల్యూటిన్ అనేది ఒక ?
    1. నీలి రంగు వర్ణ ద్రవ్యం
    2. పసుపు రంగు వర్ణ ద్రవ్యం
    3. గోధుమ రంగు వర్ణ ద్రవ్యం
    4. నారింజ రంగు వర్ణ ద్రవ్యం
17. జీవ సాంకేతిక శాస్త్ర పరిధిలో వాణిజ్య స్థాయిలో మొక్కల నుంచి, సూక్ష్మజీవుల నుంచి ఉత్పత్తి చేసిన ఎంజైమ్?
    1. పపేన్  2. ట్రిప్సిన్
    3. ప్రోటియేజ్  4. ఎమైలేజ్
18. సముద్రపు ఒడ్డులో పెరిగే మొక్కలను ఏమంటారు?
    1. ఉప్పునీటి మొక్కలు
    2. నీటి బలవృక్షాలు
    3. ఎడారి మొక్కలు
    4. ఇసుక మొక్కలు
19. జంతువుల ప్రవర్తనను అధ్యయనం చేయడాన్ని ఏమంటారు?
    1. ఎటిమాలజి  2. ఇథాలజీ
    3. ఎకాలజీ  4. యాఫెనిక్స్
20. కింది వాటిలో ప్రతి దేహాల ఉత్పత్తికి సంబంధించిన విటమిన్ ఏది?
    1. b 6  2. b 12
    3. b 1  4. b 2
21. సీరలాజికల్ పరీక్షల్లో అత్యంత అమ్యూలమైనది ఏ ప్రక్రియలో ?
    1. వర్గీకరణలో  2. గుర్తింపులో
    3. వైవిధ్యంలో
    4. ప్రవర్తన నామావళిలో
22. ముత్యాలు కింది వాటిలో దేని నుంచి ఉత్పత్తి అవుతాయి?
    1. అనెలిడ్  2. ఆర్థ్రోపొడ
    3. ఫొరిఫెరా  4. మొలస్కా
23. జల నిస్సారణ నాలుక వంటి నోటి భాగాలు దేనిలో కనిపిస్తాయి?
    1. దోమలో  2. బొద్దింకలో
    3. సీతాకోకచిలుకలో  4. ఈగలో
24. మయోపియా దేనికి సంబంధించనది?
    1. గుండె  2. ఊపిరితిత్తులు
    3. కండ్లు  4. చెవులు
25. కోలా రకాలైన సులభ పానీయం కింది దేన్ని కలిగి ఉంటుంది?
    1. ఫాస్ఫారిక్ ఆమ్లం
    2. ఫార్మిక్ ఆమ్లం
    3. లాక్టిక్ ఆమ్లం
    4. ఎసిటిక్ ఆమ్లం
26. 'ఒరైజా సటైవా' అనేది దేని శాస్త్రీయ నామం?
    1. గోధుమ  2. మొక్కజొన్న
    3. బంగాళదుంప  4. వరి
27. కాఫీలో కలిపే చికోరి పౌడర్ దేని నుంచి గ్రహించబడును?
    1. వేరు నుంచి  2. కాండం నుంచి
    3. ఆకుల నుంచి
    4. విత్తనాల నుంచి
28. ఆక్సిజన్ లేని వర్ణ ద్రవ్యం?
    1. ఫైకోబిలిన్స్  2. కెరోటిన్
    3. పత్రరహితం  4. జాంతోఫిల్
29. కిరణజన్య సంయోగక్రియ ఏ కాంతిలో ఎక్కువగా జరుగుతుంది?
    1. సూర్యకాంతి  2. పరారుణ కాంతి
    3. నీలి కాంతి  4. అరుణ కాంతి
30. టమాట ఏ కుటుంబానికి చెందినది?
    1. గ్రామినే  2. సొలనేసి
    3. లెగ్యుమినోసి  4. మాల్‌వేసి
31. తక్కువ ఉష్ణోగ్రత స్థితిని సహించే జీవిని ఏమంటారు?
    1. స్టెనోథర్మల్  2. సైక్రోఫైల్స్
    3. యూరిథర్మల్  4. పాయికిలోథర్మల్
32. భారతదేశం మొదట జన్యుపరంగా తయారు చేసిన టీకా మందు?
    1. మలేరియా  2. ఎఫ్.యమ్.డి.
    3. హెచ్.బి.వి.  4. బి.సి.జి
33. కింది వాటిలో ఏ ఎంజైమ్స్ తక్కువగా జీవకృత్రిమ ప్రతి క్రియలో పాలుపంచుకొంటాయి?
    1. లయేజ్  2. లైగేజ్
    3. ట్రాన్స్‌ఫరేసెస్  4. హైడ్రోలేజ్
34. చేప అంతర చెవి ప్రధాన విధి?
    1. వినికడి  2. ధ్వని ఉత్పాదన
    3. సమతాస్థితి
    4. నీటిలో మార్పులను పసిగట్టడం
35. మైక్రోలైటిక్ రక్తహీనత దేని లోపం వల్ల కలుగుతుంది?
    1. ఫొలాసిస్  2. బియోటిన్
    3. నియాసిన్  4. పాంటోథెనిక్ ఆమ్లం
36. 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ' ఎక్కడ ఉంది?
    1. కేరళ  2. గోవా
    3. గుజరాత్  4. తమిళనాడు
37. గోబర్ గ్యాస్‌లోని ప్రధానమైన ఘటకం?
    1. మీథేన్  2. ఈథేన్
    3. క్లోరిన్  4. ప్రొపేన్
38. గ్రీకు భాషలో 'చిరాల్' దేన్ని సూచిస్తుంది?
    1. భుజం  2. పాదం
    3. చెయ్యి  4. కాలు
39. ఆల్కలాయిడ్లకు ఆవశ్యకమైన మూల పదార్థం?
    1. సల్ఫర్  2. ఆక్సిజన్
    3. నైట్రోజన్  4. ఫాస్ఫరస్
40. 'ప్రొంటోసిల్' అనేది ఒక ?
    1. డ్రగ్  2. ప్రో–డ్రగ్
    3. విరుగుడు మందు/ ఓవర్ ది కౌంటర్ డ్రగ్
    4. కృత్రిమ/ సింథటిక్ పెనిలిసిన్
41. బ్యాక్టీరియం అయిన 'బాసిల్లస్ తురుంజియెన్సిస్' నుంచి BT జన్యువును పంట మొక్కకు మార్పిడి చేస్తే దేనిపై నిరోధక శక్తి చూపిస్తుంది?
    1. ఇన్‌సెక్ట్స్  2. వైరస్
    3. బ్యాక్టీరియా  4. ఫంగస్ ఇన్ఫెక్షన్
42. కిందివాటిలో ప్రొటీన్ బ్లాక్స్‌ను నిర్మించేది?
    1. రైబోసోమ్స్  2. గ్లూకోజ్
    3. ఫాటీ ఆసిడ్స్  4. ఆమైనో ఆసిడ్స్
43. సెంట్రల్ ప్లాంటేషన్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఎక్కడ ఉంది?
    1. భువనేశ్వర్
    2. కాసర్‌గడ్
    3. ఎర్నాకులం
    4. తిరువనంతపురం
44. 'ఏతోరోస్క్లెరోసిస్' అనే వ్యాధి దేనికి సంబంధించింది?
    1. రక్త ప్రసరణ వ్యవస్థ
    2. అస్థిపంజర వ్యవస్థ
    3. జీర్ణవ్యవస్థ
    4. శరీర కుడ్య వ్యవస్థ
45. కింది కణవిభజన లక్షణాల్లో జంతువులు, వృక్షాలకు దేనిలో చాలా వ్యత్యాసం ఉంది?
    1. చలన దశ  2. మధ్యస్థ దశ
    3. కణవిభజన  4. ప్రథమ దశ
46. మొక్కలు నీటిని పోగొట్టుకొనే ప్రక్రియ?
    1. బాష్పీభవనం
    2. అంకురణం/ మొలకెత్తడం
    3. కిరణజన్య సంయోగక్రియ
    4. బాష్పోత్సేకం
47. జీవి ఉపలక్షణాలను దేనితో గమనించవచ్చు?
    1. జన్యు రూపం  2. దృశ్య రూపం
    3. యుగ్మవికల్పం  4. జన్యువు
48. 'సర్కమ్‌వ్యాలేషన్' ఘటన దేనివల్ల జరుగును?
    1. అంతర్గ్రహణం
    2. నిశ్వాసం
    3. విసర్జన క్రియ
    4. ఉచ్ఛ్వాసం
49. మలేరియా నిర్మూలన కార్యక్రమములో సాధారణముగా ఉపయోగించబడు చేప?
    1. ఆన్‌కోర్‌హించెస్ నెర్కా
    2. తిలాపియా మొజాంబికా
    3. గాంబూసియా  మొజాంబికా
    4. సైప్రినస్ కార్పియో
50. ఆవరణ వ్యవస్థలో గతిశీల భాగాన్ని దేన్ని పరిగణించవచ్చు?
    1. విచ్ఛిత్తి  2. ఆహార శృంఖలం
    3. ఉత్పన్నం చేసేది
    4. వాతావరణ పీడనం
51. 'నెఫ్రాలజీ' ఏ అధ్యయన శాస్త్రం?
    1. మూత్రపిండాలు
    2. గర్భధారణ మందులు
    3. వేలు ముద్రలు
    4. ఆహారం, పోషణ
52. 'గ్రీన్ హౌస్ ఎఫెక్ట్' ఏది పెరగడం వల్ల సంభవిస్తుంది?
    1. వాతారణంలో $co_2$ స్థాయి
    2. వాతావరణంలో $so_2$ స్థాయి
    3. సేంద్రీయ నేల స్థాయి
    4. నేల నత్రజని స్థాయి
53. సెంటర్ ఫర్ సెల్యూలార్ అండ్ మాలిక్యులర్ బయోలజీ ఎక్కడ ఉంది?
    1. హైదరాబాద్  2. పూనా
    3. లక్నో  4. న్యూఢిల్లీ
54. అతి పొడవైన జంతువు?
    1. ఏనుగు  2. జిరాఫీ
    3. ఆస్ట్రిచ్  4. ఒంటే
55. ఇండియా జాతీయ ఫలం?
    1.అరటి పండు  2. ఆపిల్
    3. నారింజకాయ  4. మామిడి పండు
56. ఇండియా జాతి వృక్షం?
    1. మామిడి చెట్టు  2. వేపచెట్టు
    3. కొబ్బరిచెట్టు  4. మర్రిచెట్టు
57. పయేరియా వ్యాధి దేనికి సంబంధించింది?
    1. ముక్కు  2. చిగుళ్ళు
    3. గుండె  4. ఊపిరితిత్తులు
58. ఆంత్రం దేని భాగం?
    1. చిన్నపేగు  2. పెద్దపేగు
    3. కడుపు  4. కాలేయం
59. బ్రాంఖైటీస్ వ్యాధి దేనికి సంబంధించింది?
    1. రక్తం  2. కాలేయం
    3. గుండె  4. శ్వాసనాళం
60. బేరియంను దేనికి వాడుతారు?
    1. రక్త వర్గాన్ని తెలుసుకోవడానికి
    2. అన్న వాహిక X–రే తీయాడానికి
    3. మెదడు X–రే తీయటానికి
    4. పైవి ఏవి కావు
61. 'డయాలసిస్' దేని నివారణ కోసం వాడతారు?
    1. మూత్ర పిండాల క్షీణత
    2. గుండె బలహీనత
    3. మెదడు వ్యాధి
    4. పైవేవి కావు

### సమానాలు

| | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 1 | 3.4 | 4.1 |
| 5.2 | 6.3 | 7.1 | 8.4 |
| 9.1 | 10.4 | 11.1 | 12.1 |
| 13.1 | 14.3 | 15.4 | 16.2 |
| 17.3 | 18.1 | 19.2 | 20. 1 |
| 21. 1 | 22.4 | 23.3 | 24.3 |
| 25.1 | 26.4 | 25.1 | 26.4 |
| 27.1 | 28.2 | 29.4 | 30.2 |
| 31.1 | 32.3 | 33.1 | 34.3 |
| 35.1 | 36.2 | 37.1 | 38.3 |
| 39.4 | 40.1 | 41.1 | 42.4 |
| 43.4 | 44.1 | 45.1 | 46.4 |
| 47.1 | 48.1 | 49.3 | 50.2 |
| 51.1 | 52.1 | 53.1 | 54.2 |
| 55.4 | 56. 4 | 57.2 | 58.1 |
| 59.4 | 60.2 | 61.1 | |

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..